ఎవరు ఇస్లాంను అంగీకరించారో, తగినంత జీవనాధారం పొందారో, మరియు అల్లాహ్ తనకు ఇచ్చిన దానితో సంతృప్తి చెందారో, నిశ్చయంగా అతను విజయవంతుడయ్యాడు

అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ ఆస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన, రసూలుల్లాహ్
సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరు ఇస్లాంను అంగీకరించారో, తగినంత జీవనాధారం పొందారో, మరియు అల్లాహ్ తనకు ఇచ్చిన దానితో సంతృప్తి చెందారో, నిశ్చయంగా అతను విజయవంతుడయ్యాడు." [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్టంగా ఇలా చెప్పినారు: "ఎవరైతే తన ప్రభువు (అల్లాహ్)కు సమర్పించుకుని, ఆయన ద్వారా ఇస్లాం మార్గాన్ని పొందుతాడో, అతని అవసరాలకు సరిపడే హలాల్ జీవనోపాధి పొందుతాడో, (అధికంగానూ కాదు, తక్కువగానూ కాదు — అవసరానికి సరిపడేంత మాత్రమే), అల్లాహ్ అతనికి ప్రసాదించిన దానితో అతను సంతృప్తిగా, ఆనందంగా ఉంటాడో
- అతడే నిజమైన విజేత, విజయాన్ని సాధించినవాడు."

https://sunnah.global/hadeeth/te/show/5814